


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 27 | 06-04-2026 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## ఈ కొత్త హైకోర్టు భవనం

# ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీక

2 లో..

- అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు
- 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణం
- ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమే రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన సీజేఐ

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.





## యూఎస్ సైన్యం కదలికలపై చైనా కంపెనీల నిఘా

గల్ఫ్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా టెక్ కంపెనీలు అమెరికా సైన్యం కదలికలపై ఓ కన్నేశాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. చైనా ప్రభుత్వం ఇరాన్‌కు నేరుగా మద్దతు ప్రకటించనప్పటికీ ఈ ప్రైవేటు కంపెనీల సాయంతో పరోక్షంగా సహకరి స్తోందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని చైనా కంపెనీలు ఏఐ సాయంతో విశ్లేషిస్తూ అమెరికా సైన్యం కదలికలను గమనిస్తున్నాయి.

వార్త 2లో



## హోర్ముజ్‌ను దాటిన మరో నౌక.. భారత్ వైపు సేఫ్‌గా జర్నీ

గ్రీన్ ఆశా అనే మరో సరకు రవాణా నౌక సురక్షితంగా హోర్ముజ్‌ను దాటింది. ఎల్‌పీజీతో ఉన్న ఈ నౌక భారత్ వైపు బయలుదేరినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు మొదలుపెట్టిన నాటి నుంచి హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

వార్త 2లో



## మత్తు పదార్థాలు సేవిస్తూ అడ్డంగా బుక్కయ్యారుగా..

మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. పార్టీపై రైడ్ చేసి మాదక ద్రవ్యాలు సేవిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుల్లో డీజే ప్లేయర్, వ్యాపారులతోపాటు ఓ మోడల్ కూడా ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఈగల్ టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. గోల్కొండలోని తారామతి బరదారిలో శనివారం అర్ధరాత్రి ఇంటర్నేషనల్ డీజే ' ' పేరుతో పార్టీ జరిగిందని ఈగల్ టీమ్ తెలిపింది. ఆ డ్రగ్స్ పార్టీపై రైడ్ చేసినట్లు పేర్కొంది

వార్త 2లో

## ఆ ఐదు తీర్మానాలు

# పరిష్కరించాల్సిందే : కవిత డిమాండ్..

సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేద న్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు.



వార్త 2లో

## బట్టలు మార్చినంత ఈజీగా

# పార్టీలు మార్చను

తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



వార్త 2లో



2

## ఏ ఎన్నికలు జరిగినా.. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీ బీజేపీ చీఫ్

రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు.

## ఖానాపూర్ పీఠం.. బీజేపీ-బీఆర్ఎస్ కూటమి కైవసం



2

# యూఎస్ సైన్యం కదలికలపై చైనా కంపెనీల నిఘా

ఇంటర్నెట్ డెస్క్: అక్షరకలం ప్రతినిధి

గల్ఫ్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా టెక్ కంపెనీలు అమెరికా సైన్యం కదలికలపై ఓ కన్నేశాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. చైనా ప్రభుత్వం ఇరాన్‌కు నేరుగా మద్దతు ప్రకటించనప్పటికీ ఈ ప్రైవేటు కంపెనీల సాయంతో పరోక్షంగా సహకరిస్తోందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని చైనా కంపెనీలు ఏఐ సాయంతో విశ్లేషిస్తూ అమెరికా సైన్యం కదలికలను గమనిస్తున్నాయి. ఈ దిశగా రూపొందించిన ఏఐ నిఘా టూల్స్‌ను బహిరంగంగానే ప్రచారం చేసుకుంటున్నాయి. శాటిలైట్ చిత్రాలు, ఫ్లైట్ ట్రాకర్లు, షిప్పింగ్ సమాచారం వంటి వాటిని ఏఐతో విశ్లేషిస్తూ చైనా కంపెనీలు అమెరికా సైన్యం కదలికలపై పక్కా సమాచారాన్ని సేకరిస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా సైనిక విమానాల సమాచారాన్ని బహిరంగపరిచే అనేక పోస్టులు ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నా యి. ఇరాన్ యుద్ధం తరువాత ఇలాంటి ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ కంపెనీలకు చైనా మిలిటరీ వ్యవస్థతో కూడా సంబంధాలు ఉన్నాయి. చైనా రక్షణ రంగానికి ప్రైవేటు రంగ కంపెనీల శక్తిసామర్థ్యాలను జోడించే దిశగా అక్కడి ప్రభుత్వం ఈ సంస్థలను ప్రోత్సహిస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ తీరుతో అమెరికాకు ముప్పు ఎంత అనేదానిపై కూడా రక్షణ రంగ నిపుణులు పలు రకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ టూల్స్ సామర్థ్యాలు పెరిగే కొద్దీ అమెరికాకు తన సైన్యం కదలికలను గోప్యంగా ఉంచడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. ప్రైవేటు రంగ జియోస్పేషియల్ విశ్లేషణ సామర్థ్యాలు పెరిగే కొద్దీ చైనాకు సంక్షోభ సమయాల్లో అమెరికాకు సవాలు విసిరే సత్తా పెరుగుతుందని అంటున్నారు. చైనా కంపెనీలు ఏఐని యుద్ధం రంగంపై నిఘా పెట్టే సాధనంగా మార్చేస్తున్నాయని అమెరికన్ చట్టసభల సభ్యులు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాన్ని వాడుకుని చైనా కంపెనీలు లాభపడుతున్నప్పటికీ చైనా ప్రభుత్వం మాత్రం శాంతిస్థాపనకు పదే పదే పిలుపునిస్తోంది. ఈ వ్యూహంతో యుద్ధంలో నేరుగా జోక్యం చేసుకోకుండానే చైనా వ్యూహాత్మ లాభాలను పొందుతోందని నిపుణులు కామెంట్ చేస్తున్నారు.

# హోర్ముజ్‌ను దాటిన మరో నౌక.. భారత్ వైపు సేఫ్‌గా జర్నీ

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

గ్రీన్ ఆశా అనే మరో సరకు రవాణా నౌక సురక్షితంగా హోర్ముజ్‌ను దాటింది. ఎల్‌పీజీతో ఉన్న ఈ నౌక భారత్ వైపు బయలుదేరినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు మొదలుపెట్టిన నాటి నుంచి హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ ఆంక్షల కొనసాగుతున్నప్పటికీ భారత్‌కు బయలుదేరిన పలు ట్యాంకర్‌లు సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటగలిగాయి. భారత నౌకలు సేఫ్‌గా హోర్ముజ్‌ను దాటేందుకు వీలుగా కేంద్రం ఇరాన్‌తో చర్చలు కొనసాగిస్తోంది. తమకు హానితలపెట్టే దేశాల నౌకలకే హోర్ముజ్ మీదుగా అనుమతి ఉండదని ఇరాన్ ఇప్పటికే ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌కు తెలిపింది. ఈ ఆంక్షలను మరింత విస్తరించే అవకాశం ఉందని కూడా ఇరాన్ ఇటీవల సంకేతాలిచ్చింది. ప్రపంచ సరకు రవాణాకు కీలకమైన బాబ్ ఎల్ మాండేబ్ జలసంధిని కూడా టార్గెట్ చేసే అవకాశం ఉందనే సంకేతాలిచ్చింది. ఇక ఆరు వారాలుగా గల్ఫ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.

# ఆ ఐదు తీర్మానాలు పరిష్కరించాల్సిందే: కవిత డిమాండ్..

హైదరాబాద్:అక్షరకలం ప్రతినిధి

సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..'సింగరేణిపై రేవంత్ సర్కార్‌కు అవగాహన లేదు. నైనీ బ్లాక్‌కు సంబంధించి మన కార్మికులు చేసిన ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ బాధ, ఆక్రోశంతోనే సింగరేణిలో 13 వేల మంది కార్మికులు ఎక్కువగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రధాని మోదీ లేబర్ కోడ్ పేరుతో నాలుగు నల్ల చట్టాలు తెస్తే.. ఆ చట్టాలను తమ రాష్ట్రంలో అమలు చేసేది లేదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. అలాంటి నిర్ణయం తీసుకున్న ఆమెకు మనం సెల్యూట్ చేయాల్సిందే. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయటం లేదు. కానీ మన రాష్ట్రం మాత్రం ఈ చట్టాలను అమలు చేయమని చెప్పే విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారు. ఇవాళ్టి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధానంగా ఐదు తీర్మానాలు చేసుకున్నాం. ఈ సమావేశంలో చర్చించి చేసిన తీర్మానాలను లేఖ రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తాం. తెలంగాణకు సింగరేణి ప్రాణపదం. కచ్చితంగా సంస్థను కాపాడుకుంటాం. 70 ఏళ్ల వయసులో మా హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌పై రౌడీ షీట్ పెట్టారు. ఆయన పెద్ద రౌడీ అని ప్రభుత్వం అనుకుంటే మేము చిన్న రౌడీలం. మాతోపాటు ధర్మసమాజ్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కూడా జత చేరాయి. మా రౌడీల గుంపును తట్టుకోవటం ప్రభుత్వం వల్ల కాదు. ఈ కార్యక్రమాన్ని ఏదో రాజకీయ కార్యక్రమం లాగా కాదు.. సింగరేణి సంస్థను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పెట్టాం. మరో 20 రోజుల్లో కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం. మేము తీర్మానం చేసిన అంశాలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి. లేదంటే రాజకీయ పార్టీగా ఏర్పడిన తర్వాత బొగ్గు బాయి బాట పడుతాం. అదే విధంగా సమ్మెకు కూడా వెనుకాడబోం. మాతో, సింగరేణితో పెట్టుకోవద్దు. రాజకీయ పార్టీగా వచ్చిన తర్వాత ప్రజలకు మంచి చేసే కొత్త తరహా రాజకీయాలు ఎలా ఉంటాయో చూపించబోతున్నాం' అని కవిత చెప్పుకొచ్చారు.

# మత్తు పదార్థాలు సేవిస్తూ అడ్డంగా బుక్కయ్యారుగా..

హైదరాబాద్: మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. పార్టీపై రైడ్ చేసి మాదక ద్రవ్యాలు సేవిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుల్లో డీజే ప్లేయర్, వ్యాపారులతోపాటు ఓ మోడల్ కూడా ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఈగల్ టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. గోల్కొండలోని తారామతి బరదారిలో శనివారం అర్ధరాత్రి ఇంటర్నేషనల్ డీజే ' ' పేరుతో పార్టీ జరిగిందని ఈగల్ టీమ్ తెలిపింది. ఆ డ్రగ్స్ పార్టీపై రైడ్ చేసినట్లు పేర్కొంది. గోల్కొండ పోలీసులు, ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ టీమ్స్ సంయుక్తంగా దాడులు చేసినట్లు వెల్లడించింది. పార్టీలో మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని పేర్కొంది. ఈ మేరకు పార్టీపై రైడ్ చేసి 35 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు చేసినట్లు వెల్లడించింది. ఇందులో ఆరుగురికి పాజిటివ్‌గా వచ్చిందని.. వారిలో ఐదుగురు గంజాయి, ఒకరు అంఫెటమిన్ తీసుకున్నట్టు నిర్ధారణ అయ్యినట్లు ఈగల్ టీమ్ తెలిపింది. దీంతో వారిపై చీణూూ చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించింది. అరెస్టయిన వారిలో డీజే ప్లేయర్, వ్యాపారులు, ఓ మోడల్ ఉన్నట్లు పేర్కొంది. వీరంతా డ్రగ్స్ తీసుకున్నట్లు విచారణలో అంగీకరించారని తెలిపింది. డ్రగ్స్ నెట్‌వర్క్‌పై ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పింది. మత్తుపదార్థాలు సేవించి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని.. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించింది.

# ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీక

### అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు

### 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణం

### ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమే

### రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు...

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన సీజేఐ






హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పే ర్కొన్నారు. ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బట్టలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చను

### తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదు

### బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటికి బీఆర్‌ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్‌ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే.. తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి పోటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని.. ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని.. వాటిని ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు. ఆనాడు కేసీఆర్ చేసిన నియంత పోకడలన్నీ సమాజానికి తెలిశాయన్నారు. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బీఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాల్లో కొత్తగా జీవన్ రెడ్డి, తాను, బొడిగె శోభ తదితరులు టీఆర్‌ఎస్‌లోకి వెళ్లారనే పిచ్చి ప్రచారం సాగుతోందని ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇరవై ఏళ్ళ పాటు బీఆర్‌ఎస్‌లో ఉన్నానని, దీంతో సహజంగానే ఆ పార్టీలోని నేతలతో తనకు పరిచయాలు ఉంటాయని పేర్కొన్నారు. తన క్యారెక్టర్ మొత్తం ప్రజల వద్ద కించపరిచే ప్రయత్నం చేశారంటూ బీఆర్‌ఎస్ నేతలపై మండిపడ్డారు. తనను అభిమానించే చాలా మంది ఈటెల రాజేందర్ లాంటి లీడర్ బీఆర్‌ఎస్ పార్టీలోకి వెళితే బాగుంటుందనే ఒక చర్చ సైతం సాగుతోందన్నారు. ఇలా అని తాను అనడం లేదని.. కేవలం చర్చ మాత్రమేనని ఈ సందర్భంగా రాజేంద్ర క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చను ఆపాల్సిన అవసరం, బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మినహాయిస్తే మిగిలిన ఆరుగురు ఎంపీలు ఇకపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా పని చేస్తామని ఈటల పేర్కొన్నారు.

# ఏ ఎన్నికలు జరిగినా.. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీ బీజేపీ చీఫ్

జనగామ,

రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రమే నగదు ఇస్తుందని వివరించారు. రాష్టంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకు పోయిందంటూ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ఎవ్వరు కూడా తృప్తిగా లేరన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు యుద్ధాలతో ఇబ్బంది పడుతున్నారు కానీ.. దేశంలో మోదీ నాయకత్వంలో మాత్రం ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ కొరత లేకున్నా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందంటూ ఫేక్ ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌పై ఎన్ రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో లాక్ డ్రైన్లు, బ్రేక్ డౌన్లు ఉండవని ఎన్ రాంచందర్ రావు తెలిపారు.

# ఖానాపూర్ పీఠం.. బీజేపీ-బీఆర్‌ఎస్ కూటమి కైవసం


నిర్మల్ జిల్లా, అక్షరకలం ప్రతినిధి

ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. ఆ మున్సిపాలిటీ పీఠాన్ని బీజేపీ-బీఆర్‌ఎస్ కూటమి కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కార్పొరేటర్ అంకం మౌనిక ఎన్నికవగా, వైస్ ఛైర్మన్‌గా బీఆర్‌ఎస్ అభ్యర్థి మహమ్మద్ షోయబ్ ఎన్నికయ్యారు. అంతకముందు.. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా శనివారంనాడు కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కాంగ్రెస్ కౌన్సిలర్లు.. అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో సమావేశం మధ్యలోనే ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. దీంతో అధికారులపై ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ, బీఆర్‌ఎస్ సభ్యులు ఆగ్రహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే వ్యతిరేక నినాదాలతో ఆందోళన చేపట్టారు. ఇక.. ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉండగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ - 4, బీజేపీ - 4, కాంగ్రెస్ - 3 స్థానాల్లో గెలుపొందగా.. స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు పెరిగింది. దీంతో ముందుగా ఛైర్మన్ ఎన్నిక వేళ బీజేపీ అభ్యర్థిగా మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా ఆమె పేరును ప్రతిపాదించడాన్ని తప్పుబడుతూ ఆయన ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్య ఛైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం...

### ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం: ఇరాన్

తమ భూభాగంలో అమెరికా చేపట్టిన ఓ రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామని ఇరాన్ ప్రకటించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ఒక సీ-130 రవాణా విమానంతో పాటు రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ రివొల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా చేపట్టిన ఈ చర్య పూర్తిగా విఫలమైందని ఇరాన్ సైనిక కమాండ్ పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. అయితే, ఈ ఆపరేషన్ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైందని, తమ పైలట్‌ను విజయవంతంగా రక్షించుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. గత శుక్రవారం ఇరాన్ కూల్చివేసిన తమ ఎఫ్-15ఈ యుద్ధ విమానంలో తప్పిపోయిన రెండో పైలట్‌ను (కల్నల్ ర్యాంక్ అధికారి) సురక్షితంగా కాపాడినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికా సైనికుడు కూడా గాయపడలేదని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టులో పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధ్య ఇరాన్‌లో అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానం కూలిపోయింది. అందులోని ఇద్దరు పైలట్లలో ఒకరిని వెంటనే రక్షించగా, రెండో పైలట్ కోసం అమెరికా ప్రత్యేక దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే అమెరికా విమానాలను కూల్చివేశామని ఇరాన్



చెబుతోంది. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో శత్రు విమానాలు మంటల్లో కాలిపోతున్నాయని ఇరాన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూడా కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇదే సమయంలో మరో అమెరికా యుద్ధ విమానం ఏ-10ను కూడా కూల్చినట్లు వార్తలు వస్తుండటం గమనార్హం.

# లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05:**



గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో పీసీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టబద్ధమైన నమోదు ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తారని, మరల పునరావృతం అయితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల వరకు లేదా అంతకుమించి జరిమానా విధిస్తారని వివరించారు. సంబంధిత వైద్యులు, సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతి పత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేస్తారని పేర్కొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05:**



ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం ఏప్రిల్ 6న రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ జిల్లా బాసర, ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందన్నారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు...



**అక్షరకలం,చండూరు**

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, దళిత జాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు మాదిగ సంఘాల నాయకుల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఐఖ్య వేదిక నాయకులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మెయిన్ సెంటర్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబూజీ ఎన్నో అవమానాలు ఎదురైనా దళిత జాతి అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రిగా, తొలి ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఏ పార్టీలో ఉన్నా, ఏ సంఘంలో పనిచేస్తున్నా జాతి ప్రయోజనాల కోసం సమిష్టిగా, ఐఖ్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి శంకర్, ఆడెపు పరమేష్, కురుపాటి శ్రవణ్, శాక నర్సింహా, రామ్మోహన్, బుచ్చాల ప్రవీణ్, తాడిశెట్టి సంతోష్, పాల్గొన్నారు...

# దళితుల హక్కుల కోసం విశేష కృషిచేసిన చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్ రామ్

**మందమర్రి, ఏప్రిల్ 05 అక్షర కలం ప్రతినిధి:**

దళితుల హక్కుల కోసం విశేష కృషిచేసిన దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన జయంతి వేడుకలకు పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం నాయకులు హాజరై, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని తెలిపారు. దళితుల హక్కుల సాధనలో జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం అపూర్వమని, దేశ రాజకీయ చరిత్రలో అత్యంత కాలం ప్రజా సేవ చేసిన మహా



నేతలలో ఆయన ఒకరని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ మంత్రివర్గంలో రైతులకు న్యాయం చేయడానికి ఆయన చేసిన చొరవ స్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, మైనార్టీ సంఘం నాయకులు కలీమ్, దళిత సంఘాల నాయకులు తుంగపిండి శంకర్, ఆయిందాల సాగర్, ఆది జాంబవ సంఘం నాయకులు దాసరి రాజనర్సు, బీదునూరి శంకర్, ఉప్పులేటి నరేష్, నెరువట్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం, తుంగపిండి శ్రీనివాస్, నందిపాట రవి, మాల సంఘం నాయకులు కనకం రవి, పల్లె నరసింహులు, యువజన సంఘం నాయకులు కనకం రాజు, రామకృష్ణ లు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు

**ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు**

**కేంద్ర, రాష్ట్ర నేతల సమక్షంలో శుభాకాంక్షల వెల్లువ**

**భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు**

**ప్రముఖ నేతల హాజరుతో శుభాకాంక్షల సందడి**

**కార్యకర్తలతో కిటకిటలాడిన కార్యక్రమం**



**ఉప్పల్, ఏప్రిల్ 5 (అక్షర కలం):**

ఉప్పల్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర కార్మిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తదితరులు హాజరై శిల్పారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్నెని ఫణీంద్ర మాట్లాడుతూ త్వరలో చట్టసభల్లో పాల్గొననున్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి విషయంలో సహకరించిన ఉప్పల్ డివిజన్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోజూ ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ఆరోగ్యకరమైన ఆహారాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సాయంత్రం అయిందంటే చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. కానీ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు, శక్తి లభించడంతోపాటు రోగాలను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. సాధారణంగా వీటిని చాలా మంది తినరు. కానీ అవి అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి కాస్త పోపు వేసి గుడాల (గుగ్గిళ్ల) మాదిరిగా చేసుకుని తినవచ్చు. దీంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

## పోషకాలు అధికం..

సోయాబీన్స్‌ను 100 గ్రాముల మోతాదులో ఉడకబెట్టి తింటే సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 18 గ్రాములు, కొవ్వులు 9 గ్రాములు, పిండి పదార్థాలు 6 గ్రాములు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నిషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. సోయాబీన్స్‌లో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి.


# భక్తులకు గుడ్‌న్యూస్.. గానుగాపూర్ దత్త దర్శనానికి ఆర్టీసీ స్పెషల్

## ప్యాకేజీ ధర ఎంతంటే..?

**దత్తాత్రేయస్వామి భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సును నడుపనున్నట్లు పేర్కొంది. ఈ నెల 17న అమావాస్య సందర్భంగా ప్రత్యేకంగా సర్వీసును నడిపించనున్నట్లు తెలిపింది. గానుగాపూర్‌తో పాటు మహారాష్ట్రలోని పండరీపూర్, తుల్జాపూర్ ఆలయాల దర్శనం కూడా కల్పించనున్నది. సర్వీసు నంబర్ 92221 గల ఈ ప్రత్యేక బస్సు.. ఈ నెల 16న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి గానుగాపూర్‌కు బయలుదేరనున్నది.17న దత్తాత్రేయస్వామి దర్శనానంతరం.. అదే రోజు మధ్యాహ్నం12 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు పండరీపూర్ చేరుకుంటుంది. అక్కడ పాండురంగస్వామి దర్శనం అనంతరం రాత్రి10 గంటలకు తుల్జాపూర్‌కు వెళ్తుంది.**


తుల్జాభవానీ దర్శనానంతరం 18న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరనున్నది. అదే రోజు రాత్రి 8.30 గంటలకు ఎంజీబీస్‌కు చేరుకుంటుంది. గానుగుపూర్ ప్రత్యేక ప్యాకేజీ ధరను రూ.2500గా టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.ఈ ధరలో ప్రయాణ సదుపాయం మాత్రమే సంస్థ కల్పిస్తోంది. దర్శనం, భోజన, వసతి సదుపాయాలు భక్తులదే బాధ్యత ఉంటుందని యాజమాన్యం తెలిపింది. గానుగాపూర్ ప్రత్యేక బస్ ముందస్తు రిజర్వేషన్‌ను టీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ లో చేసుకోవచ్చని తెలిపింది. లేదంటే ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్లలోని కౌంటర్లలో ఈ టికెట్లను పొందవచ్చని చెప్పింది. ఈ ప్రత్యేక బస్సుకు సంబంధించిన పూర్తి వివరాలకు 9440566379, 9959226257,9959224911 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 2026 మార్చి 31న భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక బీజేపీకి అదనపు బలాన్నిచ్చింది. యువతను ఆకర్షించే వ్యూహాత్మక అడుగుగా పార్టీ భావిస్తోంది. లియాండర్ పేస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతారని బీజేపీ నమ్ముతోంది. లియాండర్ పేస్ 1973 జూన్ 17న కోల్‌కతాలో క్రీడా నేపథ్యమున్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీ కాంస్యం సాధించగా, తల్లి జెన్నిఫర్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది ఆయన తండ్రి కన్నుమూశారు. పేస్ 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం సాధించిన కేడీ జాదవ్ తర్వాత తొలి భారతీయుడు ఆయనే. ఆయనకు 1990 అర్జున, 1996 ఖేల్ రత్న, 2001 పద్మశ్రీ, 2014 పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. పురుషుల సింగిల్స్‌లో గ్రాండ్‌స్లామ్‌లు లేకున్నా డబుల్స్‌లో పేస్ చరిత్ర సృష్టించారు. పురుషుల డబుల్స్‌లో మొత్తం ఎనిమిది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (2012 ఆస్ట్రేలియన్ ఓపెన్ సహా పలుమార్లు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) కైవసం చేసుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆయన పది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. మూడు ఆస్ట్రేలియన్ ఓపెన్, ఒక ఫ్రెంచ్ ఓపెన్, నాలుగు వింబుల్డన్, రెండు యూఎస్ ఓపెన్ టైటిళ్లు ఇందులో ఉన్నాయి. ఈ అద్భుత రికార్డు ఆయన్ని టెన్నిస్ చరిత్రలో అత్యుత్తమ డబుల్స్ ఆటగాళ్లలో ఒకరిగా నిలబెట్టింది.

# వైభవ్ సూర్యవంశీని వెంటనే ఇంగ్లండ్‌కు పంపండి

**టీమిండియా టీనేజ్ సెన్సేషన్, రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతని బ్యాటింగ్ అద్భుతమని కొనియాడిన మైఖేల్ వాన్.. ఆలస్యం చేయకుండా అతన్ని అంతర్జాతీయ క్రికెట్ ఆడించాలని బీసీసీఐకి సూచించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యంశీ (17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసింది.**

15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది. వైభవ్ బ్యాటింగ్‌కు ఫిదా అయిన మైఖేల్ వాన్.. అతన్ని వెంటనే భారత జట్టులోకి తీసుకోవాలని, టీమిండియా అప్‌కమింగ్ ఇంగ్లండ్ టూర్‌కు పంపించాలని సూచించాడు. 'వైభవ్ భారత జట్టులో ఎప్పుడు అరంగేట్రం చేస్తాడు. ఐపీఎల్ సీజన్‌కు ఇది ఆరంభం మాత్రమే అయినప్పటికీ, భారత జట్టు కొన్ని నెలల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో వైట్ బాల్ సిరీస్‌లు ఆడనుంది. బీసీసీఐ తెలివిగా ఆలోచిస్తే.. ఆ పర్యటనకు వైభవ్‌ను టీ20 జట్టులో చేర్చాలి. అతనికి తుది జట్టులో చోటు ఇవ్వకపోయినా.. సీనియర్ ఆటగాళ్లతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకునే అనుభవం కల్పించాలి. 15 ఏళ్ల బాలుడికి ఇంగ్లండ్ పర్యటనకు అనుమతిస్తారో లేదో నాకు తెలియదు. కానీ అతనికి ఆ అనుభవాన్ని ఇవ్వడం భారత క్రికెట్‌కు మంచిది. అతను ఆడటానికి అర్హుడనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. యశస్వి జైస్వాల్ ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. కానీ వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరుతో అతను ఒక సాధారణ ఆటగాడిలా కనిపించాడు. జైస్వాల్ బంతిని అంచనా వేస్తూ ప్రశాంతంగా ఆడటానికి ప్రయత్నించగా.. ఈ కుర్రాడు మాత్రం కేవలం బంతిని మైదానం బయటకు పంపడంపైనే ఫోకస్ పెట్టాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం.'అని మైఖేల్ వాన్ చెప్పుకొచ్చాడు. యశస్వి జైస్వాల్ సహకారంతోనే తాను మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చానని వైభవ్ సూర్యవంశీ తెలిపాడు. 'నా సహచర ఓపెనర్ జైస్వాల్.. ప్రతి బంతి తర్వాత నాతో మాట్లాడుతూనే ఉంటాడు. ఎప్పుడు సింగిల్స్ తీయాలో చెబుతుంటాడు. నాకు స్ట్రైకింగ్ ఇస్తూ.. బంతి బ్యాట్‌పైకి వస్తుందని షాట్స్ ఆడమని ప్రోత్సహిస్తాడు.'అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA

# మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

## ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా



మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.

# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ



సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.






## ప్రజా పాలనలో భాగంగా ఉచిత వైద్య సేవలు

**--సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**





**అక్షరకలం చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాల లో భాగంగా జనగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ లోడె రఘు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.అదేవిధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయనిధి),పేద ప్రజల పాలిట వరం లాంటిదని ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,వార్డు మెంబర్లు మంచాల ఏసు,మంచాల రవీందర్,గడ్డం లీలావతి రాజు,గడ్డం యాదయ్య,గడ్డం మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తెండి.. "మద్దతు ధర పొందండి"

**రైతులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ విజ్ఞప్తి**

**జిల్లాలో 401 కేంద్రాల ఏర్పాటు**

**ఆర్జల బావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం తదితరులు ఉన్నారు.

## బీబీనగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అక్షర కలం బీబీనగర్**

ప్రజల పక్షపాతి, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండలం తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ భగత్ , జిపిఓ నరసింహ, కంప్యూటర్ ఆపరేటర్ భానుక సాయిరాం, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

**అక్షర కలం బీబీనగర్**

స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా,సమతవాదిగా తన పాలన దక్షతతో దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రదాని డా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచి పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి , మాజీ మండల కోఅప్షన్ సభ్యులు ఎండీ .అక్బరు , ఉపసర్పంచి గోలి నరసింహ రెడ్డి , నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ , మంచాల నరహరి, ఆకుల రవిందర్ ,పిట్టల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్ ,సోమ శివ కుమార్,పొట్టనవీన్ ,గోసుకొండ సంజీవ,గుదె శ్రీశైలం,ఆకుల రఘు ,బాణోత్ కవి , పానుకుంట్ల సంజీవ గోసుకొండ మహేష్ ,పొట్ట శరత్ , పొట్ట మహేష్ ,పొట్ట బాస్కర్ ,టిల్లు ,పొట్ట నాని తదితరులు పాల్గొన్నారు



# గురుకులాల్లో "కొలువు" గుబులు

**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల భవితవ్యంపై నీలినీడలు.!**

**12 నెలల వేతనం ఇవ్వాల్సిందే**

**సీఐటీయూ డిమాండ్**

**ఈ నెల 23తో ముగియనున్న గడువు.. స్పష్టత ఇవ్వని ప్రభుత్వం**

**రోడ్డున పడనున్న 12 వేల మంది సిబ్బంది.!**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ, గిరిజన, వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలు ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. కానీ, ఈ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు మాత్రం నేడు చీకట్లోకి నెట్టబడుతున్నాయి. విద్యా సంవత్సరం ముగింపునకు వస్తుండటంతో, తమ ఉద్యోగాలు ఉంటాయో ఊడుతాయో తెలియని ఆందోళనలో వేలాది కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు ఇప్పుడు అగమ్యగోచరంగా మారాయి. విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చినప్పటికీవారి సేవల కొనసాగింపుపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పష్టత రాకపోవడంతో వేలాది కుటుంబాల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో ఔట్సోర్సింగ్




ఉద్యోగులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏడాదికి 12 నెలల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు.

### 23 తో ముగియనున్న సేవలు...

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకులాల్లో దాదాపు 12 వేల మంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 23వ తేదీతో వీరి సేవలను నిలిపివేస్తున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. అయితే, వచ్చే విద్యా సంవత్సరంలో వీరిని తిరిగి తీసుకుంటారా లేదా అనే అంశంపై ప్రభుత్వం మౌనం వహించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

### 2 నెలల పరిస్థితి ఏమిటి.?

ఏడాది పొడవునా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కష్టపడుతున్నప్పటికీ, ఔట్సోర్సింగ్ సిబ్బందికి కేవలం 10 నెలల వేతనం మాత్రమే ఇవ్వడం అన్యాయం అని సలీం విమర్శించారు. వేసవి సెలవుల్లో జీతాలు లేక ఈ ఉద్యోగులు కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### స్పందించని ప్రభుత్వం...

ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత మంత్రులను, ఉన్నతాధికారులను కలిసి విన్నవించినా ఫలితం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడం పట్ల సీఐటీయూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

### -ప్రభుత్వం ముందు సీఐటీయూ డిమాండ్లు...

ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి. విద్యా సంస్థల్లో పనిచేసే వారికి కూడా ఇతర శాఖల మాదిరిగానే 12 నెలల వేతనం చెల్లించాలి. వేసవి సెలవుల కాలానికి కూడా జీతాలు విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలి. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతన సవరణలు అమలు చేయాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదు. మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే సర్వీసు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయాలని సలీం, డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## దేశ మహనీయుల జయంతి ఉత్సవాలకు మచ్చ తేవద్దు

**సమాచారం ఇవ్వడం, సమయపాలన పాటించడం కనీస బాధ్యత**

**బిఆర్ఎస్ పట్టణ కమిటీ**

**అక్షరకలం యాదాద్రిభువనగిరి**

స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు అందరినీ ఆహ్వానించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్ లు అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా వారు జగ్జీవన్ రామ్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని రాజకీయ పార్టీల వారికి సమాచారం ఇవ్వాలని, అధికారులు, రాజకీయ నాయకులు ముఖ్యంగా భువనగిరి ఎమ్మెల్యే సమయపాలన పాటించి మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని వారు కోరారు. గతంలో కూడా ఎమ్మెల్యే మహనీయుల జయంతి ఉత్సవాలకు రెండు గంటల ఆలస్యంగా వచ్చారని, ఈసారి అదే పరిస్థితి అని వారన్నారు. మహనీయుల మీద చిత్త శుద్ధి ఉంటే అధికారులు, రాజకీయ నాయకులు సమయపాలన పాటించడం, అందరికీ సమాచారం ఇవ్వడం చేస్తారని వారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కనీసం అదికారులైనా సమయపాలన పాటించక పోవడం విచారకరమని వారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగారం అంజయ్య, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, నర్సింగరావు, సుభాష్,భూతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహనీయుల ఆశయాలకు మనమంతా పునరంకితం కావాలి

## భువనగిరిఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రాం




చౌరస్తాలో డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భువనగిరి ఏమ్మెల్యే



కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయమని అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ నెల అంటే మహనీయుల మాసం అని, ప్రతి సంవత్సరం బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకుంటామన్నారు. దళితులకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత బాబు జగజ్జీవన్ రామ్ కే దక్కుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా భిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఆయన తెలిపారు. దేశానికి మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప మేధావి అని, నేటి తరానికి ఆదర్శనీయులని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లడుతూ 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ, మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి - -పానుగోతు బాలు నాయక్

అక్షరకలం చౌటుప్పల్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు, వారి తల్లి అయిన సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు,అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు,అద్దాల పంపిణీ,మందుల పంపిణీ అదేవిధంగా గురుకుల పాఠశాలలు,హాస్టల్లు తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తు విద్యా వ్యవస్థను బలోపితం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని పేద కుటుంబాలకు ఆరోగ్య పరిస్థితి విషమించినట్లయితే వారి రక్షణ నిమిత్తం ఆయన సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించి ఎంతోమంది అభాగ్యులను కాపాడుతున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కి మంత్రి పదవి వచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెంది మరో 10 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## నేడు భరోసా సెంటర్, జిల్లా పోలీసు ఆఫీస్ ప్రారంభం

### -- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిజీపీ శివధర్ రెడ్డి

అక్షరకలం యాదాద్రిభువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వసుంధర థియేటర్ ఎదురుగా ఉన్న ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ పక్కన నూతనంగా నిర్మించిన "భరోసా సెంటర్" జిల్లా పోలీసు ఆఫీస్ ల భవనాలను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారులు




మహేష్ కుమార్ భగవత్, చారు సిన్హా, డి ఎస్ చౌహాన్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు పాల్గొంటారు. సోమవారం ఉదయం 9 గంటలకు "భరోసా సెంటర్ " ను అతిథుల చేతుల మీదుగా ప్రారంభిస్తారు.

## ప్రభుత్వ విద్యను కించపరచడం శోచనీయం

### కార్పొరేట్ విద్యకు సీఎం బ్రాండ్ అంబాసిడర్‌లా మారారు

### టీఎస్ యుటిఎఫ్ తీవ్ర విమర్శ

అక్షరకలం నల్గొండ

ప్రభుత్వ పాఠశాలల పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆయనను కార్పొరేట్ విద్యా వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిరూపిస్తున్నాయని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించింది. ఇటీవల ఒక గ్లోబల్ పాఠశాల ప్రారంభోత్సవంలో సీఎం మాట్లాడిన తీరు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల ఫలితాలను విస్మరించడం సరికాదని, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అభ్యసనా సామర్థ్యాల విషయంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు దాదాపు ఒకే స్థాయిలో ఉన్నాయని అసర్, న్యాస్ వంటి సంస్థల సర్వేలు స్పష్టం చేస్తున్నాయని గుర్తు చేశారు. వాస్తవాలు ఇలా ఉండగా, కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే సామర్థ్యాలు లోపించాయని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ప్రభుత్వ విద్యను బలహీనపరచడమేనని ఆయన విమర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బాధ్యతల్లో కూడా ఉన్న ముఖ్యమంత్రి, ఒక కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్లడమే సమంజసంగా లేదని సంఘం అభిప్రాయపడింది. ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్పొరేట్ వ్యాపారాన్ని సమర్థిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిపై ఖర్చు ఎక్కువగా ఉందని పేర్కొనడం.. పరోక్షంగా విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించడమే అని మండిపడ్డారు.

### పభుత్వ వైఫల్యాలు - డిమాండ్లు....

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం విమర్శించారు. బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి, మూడో విడత బడ్జెట్‌లోనూ 8.22శాతం మించకపోవడం దారుణం. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ అధికారుల లేమి, ఉపాధ్యాయుల అసమతుల్యత వేధిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టకపోవడం శోచనీయం. యంగ్ ఇండియా టీపీఎస్ వంటి జనాకర్షక పేర్లతో కాకుండా, సామాన్యుడికి అందుబాటులో ఉన్న సాధారణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు.?ప్రభుత్వ విద్యను కించపరిచే వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భారతజాతి గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రావు

### బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్

అక్షరకలం నల్గొండ

భారతదేశంలో గర్వించదగిన మహనీయుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,బాబు జగ్జీవన్ రావు అని బార్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రావు గారి 119వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు హాజరై బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు, భారత రాజకీయాల్లో అగ్రగామిగా నిలిచి, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని సమానంగా చూడాలని ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, న్యాయపరమైన ఆలోచనలతో ముందుకు సాగిన ఆయన వ్యక్తిత్వం న్యాయవాదులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం నిలబెట్టే బాధ్యత న్యాయవాదులపై ఉందని, బాబు జగ్జీవన్ రావు ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి, బార్ అసోసియేషన్ గేమ్స్ సెక్రటరీ ఎన్.ప్రసన్నకుమార్, సభ్యులు సుమశ్రీ, పి.సైదులు, న్యాయవాదులు గిరి లింగయ్య గౌడ్, మంద నగేష్, బ్రహ్మాచారి, బోనగిరి రవి, పెరుమల్ల శేఖర్, రాంప్రసాద్, వంశీకృష్ణ, బర్రె సైదులు, చక్రవర్తి, అఫ్రోజ్ పలువురు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొని బాబు జగ్జీవన్ రావు గారి సేవలను స్మరించారు.

# సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

అక్షరకలం నల్గొండ

సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ



భారత దేశంలో అణగారిన వర్గాల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖ



మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆశయాలు ఆదర్శం గా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయాలకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. 22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్మిక చట్టాలను తీసుకురావడమే కాకుండా, ఇండో -పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపారు. చదువు కుటుంబానికి, సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఉన్నత చదువులు చదవాలని, సమాజాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాదో ఆలోచించాలని, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉపయోగించుకోవాలని, సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెప్పారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్పాక నరేందర్, పెరికా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏడుకొండలు, పెరిక స్వాతి, శ్రీనివాసరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ ,కత్తుల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి,దుప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధనలక్ష్మి, సైదులు, కాటం శివ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పడమటి సోమారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కందడి రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

అక్షర కలం బీబీనగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కందడి రవీందర్ రెడ్డి ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎర్రబోతు భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బద్దం సురేష్, సంయుక్త కార్యదర్శిగా సంధిగారి అశోక్ , కోశాధికారిగా గండు రవి యాదవ్ లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్వ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, ఉప సర్పంచ్ తంతర పెల్లి ప్రదీప్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి, దేశం శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగలక్ష్మి, కృష్ణ, ఎండి రేష్మ ఉస్మాన్, ఆముదాల సదానందం, నాయకులు దేవాలయ మాజీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, ఆల్వ యాదిరెడ్డి, సంధిగారి కృష్ణ, గోరుకంటి ముత్యాలు, వంటల బిక్షపతి, వాకిటి జయేందర్ రెడ్డి, ఆకుల బస్వయ్య గండు రాజు, ఆల్వ బలవంత రెడ్డి, ఆల్వ బాలకృష్ణారెడ్డి, తలబోయిన జంగయ్య యాదవ్, బొమ్మగోని విజయ్, బుర్రి మోహన్, యాకరి పరమేష్, సంధి గారి శివ, జమ్మి గారి సత్యనారాయణ, జమ్మి గారి జనార్ధన్, దాసరి సురేష్, ఎర్రబోతు రామ్మోహన్, యూత్ అధ్యక్షులుగా కొమ్మగొని అరుణ్, సోషల్ మీడియా కన్వీనర్ గోరుగంటి వేణు లు పాల్గొన్నారు.

## చింతకుంట్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఇద్దంపల్లి గ్రామంలో లక్ష్మమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....లక్ష్మమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నూతగంటి రఘు, ధర్మారెడ్డి, కొమ్ము ఉదయ్, తదితరులు ఉన్నారు.

## బ్రాహ్మణపల్లి రేషన్ షాపు సీజ్

### డీలర్‌పై 6-ఏ కేసు నమోదు



అక్షరకలం దేవరకొండ

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల రేషన్ షాపును ఆదివారం దేవరకొండ డీటీ ముబీన్ (సివిల్ సప్లైస్) తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో స్టాక్ రిజిస్టర్‌కు, నిల్వ ఉన్న సరుకులకు మధ్య భారీగా వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.దేవరకొండ సివిల్ సప్లైస్ డీటీ. రేషన్ సరుకుల నిల్వల్లో తేడాలు ఉండటం వలన షాపును సీజ్ చేసి, డీలర్‌పై 6-ఏ (6-ఎ ) కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం ఇతర సరుకుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం స్టాక్ నిర్వహించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పడమటి సోమారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కందడి రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

అక్షర కలం బీబీనగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కందడి రవీందర్ రెడ్డి ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎర్రబోతు భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బద్దం సురేష్, సంయుక్త కార్యదర్శిగా సంధిగారి అశోక్ , కోశాధికారిగా గండు రవి యాదవ్ లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్వ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, ఉప సర్పంచ్ తంతర పెల్లి ప్రదీప్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి, దేశం శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగలక్ష్మి, కృష్ణ, ఎండి రేష్మ ఉస్మాన్, ఆముదాల సదానందం, నాయకులు దేవాలయ మాజీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, ఆల్వ యాదిరెడ్డి, సంధిగారి కృష్ణ, గోరుకంటి ముత్యాలు, వంటల బిక్షపతి, వాకిటి జయేందర్ రెడ్డి, ఆకుల బస్వయ్య గండు రాజు, ఆల్వ బలవంత రెడ్డి, ఆల్వ బాలకృష్ణారెడ్డి, తలబోయిన జంగయ్య యాదవ్, బొమ్మగోని విజయ్, బుర్రి మోహన్, యాకరి పరమేష్, సంధి గారి శివ, జమ్మి గారి సత్యనారాయణ, జమ్మి గారి జనార్ధన్, దాసరి సురేష్, ఎర్రబోతు రామ్మోహన్, యూత్ అధ్యక్షులుగా కొమ్మగొని అరుణ్, గోరుగంటి వేణు లు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ 119వ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా సత్కరించారు

ఆత్మకూరు (ఎం) అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) కూరేళ్ల గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ 119 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, ఎతీజూం జిల్లా నాయకులు కూరెళ్ళరమేష్ ,సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఉప్పల నరసయ్య ,నార్కట్పల్లి సహదేవ్, జోగు సాయిలు, నార్కతపల్లి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

### కోట మైసమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

అక్షరకలం కోదాద



కోదాడ పట్టణంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షికోత్సవాన్ని కమిటీ సభ్యులు ఆదివారం కనుల పండువగ నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు జరిపారు. అనంతరం కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొడ్రాయి పునః ప్రతిష్ట కమిటీ కమిటీ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేముల రామయ్య, ఉపాధ్యక్షులుగా భీమయ్య, గంధం పాండురంగారావు, చింతల లింగయ్య, ఆలేటి చిన్న సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోటా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిలు మంచి కంటి జనార్దన్, లచ్చి మల్ల రామ్మోహన్, మాదాల ఉపేందర్, కోశాధికారిగా కోటగిరి వెంకటనారాయణ, ప్రదన సలహాదారులుగా సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, పందిరి సత్యనారాయణ, సుంకర నాగయ్య తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

### ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి మరొకటి లేదు

### విద్యారంగానికి చలసాని శేఖర్ సేవలు ప్రశంసనీయం

### కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు




అక్షరకలం కోదాడ

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వేమూరి ఫంక్షన్ హాల్ లో అనంతగిరి మండలం వాయిల సింగారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన చలసాని శేఖర్ అభినందన సభలో ఆమె ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కృషి చేస్తానన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా శేఖర్ విద్యా రంగానికి చేసిన సేవలను ప్రశంసించారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో అన్నివేళలా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, చిలుకూరు అనంతగిరి ఎంఈఓ లు నరసింహారెడ్డి తల్లాడ శ్రీనివాస్, బొల్లు రాంబాబు ఓరుగంటి రవి పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.

## రోడ్డు పైకి మురుగు రాకుండా చర్యలకు ఆదేశాలు

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

అక్షరకలం కోదాడ



కోదాడ మునిసిపల్ పరిధిలోని 13 వ వార్డు నయా నగర్ అనంత గిరి రోడ్ లో డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు స్పందించారు. ఆదివారం అవార్డు కౌనిలర్ గుర్వమ్మ సైది బాబు తో కలిసి రోడ్డు పైకి వస్తున్న మురుగును పరిశీలించారు.రోడ్డుపైకి మురుగు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బందిని రప్పించి మురుగు డ్రైనేజ్ లోకి వెళ్ళే విధంగా చర్యలను ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధికారులు పనులు చేస్తే సహించేది లేదన్నారు. అస్తవ్యస్తంగా నిర్మించిన డ్రైనేజ్ ను చూసి అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఏ పనులు నిర్వహించిన నాణ్యంగా, భవిష్యత్తులో సహితం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదృష్టితో ఆలోచించి పనులు నిర్వహించాలని ఆదేశించారు. పట్టణ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మోదే గురువమ్మ సైదుబాబు యాదవ్ 9వ వార్డు కౌన్సిలర్ సీమ నరేష్ 26వ వార్డుకాంగ్రెస్ పార్టీ నాయకులు కాజా భాయ్ పెద్దలు నాగేశ్వరావు, నెమ్మది దేవమని, లైటింగ్ ప్రసాద్ రిటైర్డ్ టీచర్ ధన మూర్తి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన టీఎస్ టిటిఎఫ్

### రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : శ్రీ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు గల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు మాట్లాడుతూ ఆర్థికంగా , సామాజికంగా సమానత్వం కోసం పోరాటం చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రావు ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలాల్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం , కిషన్ రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి , మండల నాయకులు హనుమా , రమేష్ , రాంజీ , రామారావు , సుమన్ , ప్రేమ్ కుమార్ , వీరన్న , ఉపాధ్యాయులు శ్రీను , మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# వంతారా ఎంతో వింతేరా! ..

## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!


చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్





అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%ఔ% మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ఔ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ఔ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ఔ%' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది'%ఔ% అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ%ఔ% స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్%ఔ% అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలుభారత్ సహా ప్రపంచంలోని విభిన్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్%ఔ%లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను









నయం చేసేందుకు పనిచేస్తున్నది.క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (%×ఖజచీ%), వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# అలుపెరుగని సమరం సాగించిన బాబు జగ్జీవన్ రామ్

**ఐటిడిఏ,ఎస్ డి సి.రవీంద్రనాథ్,**



**అక్షర కలం / భద్రాచలం**

దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం,ఆలు పెరగని సమరంసాగించినరాజకీయ,సామాజిక విప్లవ యోధుడు,భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ ఎస్ డి సి రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ నూట పందొమ్మిదో వ జయంతి సందర్భంగా ఐటీడీఏ పీవో, ఏ పీ ఓ జనరల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితోకలిసిఆయనచిత్రపటానికిపూలమాలవేసి నివాళులుఅర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఐదు ఏప్రిల్ పొందొమ్మిది వందల ఎనిమిదో వ సంవత్సరంలో బీహార్ లోనివెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు.పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త,రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు.భారత పార్లమెంట్లో నలభై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగావ్యవహరించాడు.పొందింది వందల ముప్పై ఐదు లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ అనేసంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించడానికి వెనకాడేదే లేదని పట్టుబట్టారు.పొందింది వందల ముప్పై ఏడు లో బీహార్ శాసనసభకుఎన్నికయ్యారు.తరువాత గ్రామీణ,కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో ఏవో సున్నం.రాంబాబు,మేనేజర్ఆదినారాయణ,శ్రీనివాస్,లక్ష్మయ్య,మోహన్,పవన్,గణేష్,మరియువివి దవిబాగలకు చెందిన సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు





జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అక్షర కలం / భద్రాచలం**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో వక్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా టీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనేత అని కొనియాడారు.సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే వివక్షను ఎదుర్కొన్నప్పటికీ ఆయన వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగి దేశసేవలో నిమగ్నమయ్యారని గుర్తుచేశారు. అలాగే స్వాతంత్ర్య సమరంలో ఆయన చురుకుగా పాల్గొని, అనంతరం రాజకీయ రంగంలో కీలక పాత్ర పోషిస్తూ కేంద్ర మంత్రిగా,ఉప ప్రధానిగా విశిష్ట సేవలుఅందించారని తెలిపారు. ముఖ్యంగా పొందొమ్మిది వందల డెభై ఒక్కటి న యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా దేశ విజయానికి ఆయన చేసిన కృషి అపూర్వమని వక్తలు వివరించారు. ఇంకా మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బాబుజీ చేసిన కృషి ప్రతి ఒక్కరికీఆదర్శమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.సమాన హక్కులు అందరికీ అందేలా కృషి చేయడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,సంఘ ప్రతినిధులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలనిసంకల్పం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టి.వి.ఎస్.ప్రసాద్,భద్రాచలంమండల అధ్యక్షులుకొమరం .శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిపి.ఎస్.వి.ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం అధ్యక్షులు ఎ. వెంకటేశ్వర్లు,భద్రాచలంపూర్వప్రధాన కార్యదర్శిజి.రామచంద్రరావ ్,దుమ్మగూడెం మండల ఉపాధ్యక్షులువి. రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గజ్వేల్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన.

**అక్ష కలం / ఇల్లందు.**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు,గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ గూండాల దాడికి నిరసనగా ఆదివారం దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణా తల్లి (జగదాంబ) సెంటర్ లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ క్యాంపు



కార్యాలయం అంటే ప్రభుత్వం ప్రతిపక్ష నాయకునికి కేటాయించిన సెమి రెసిడెంట్ పై కుంటి సాకులతో దాడికి దిగి ధ్వంసం చేసి భీభత్సం సృష్టించడమంటే ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడ మన్నారు. తెలంగాణా జాతిపిత తెలంగాణా తొలి ముఖ్యమంత్రి పై చేసిన దాడి అని ఆయన అన్నారు. యావత్ తెలంగాణా జాతి మీద జరిగిన దాడి ఇది అని,స్వయంగా ముఖ్యమంత్రి హోమ్ శాఖ మంత్రిగా ఉన్న రాష్ట్రంలో పట్టపగలు కాంగ్రెస్ గుండాలు ప్రయివేట్ సైన్యంలా వ్యవహరిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు?. ప్రశాంతంగా అభివృద్ధికి నిలయమైన తెలంగాణాలో ఈ ఆరాచకం ఏమిటని ఆయన ప్రశ్నించారు.గజ్వేల్ రాజకీయ పరిణామలు, రాష్ట్రంలో ప్రజా వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ సర్కార్ చిల్లర పనులతో చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై వందల మంది చూస్తుండగా పట్టపగలు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం శోచనీయమని రాజేందర్ విమర్శించారు.దాడికి పాల్పడిన కాంగ్రెస్ దుండగులను వెంటనే గుర్తించి,అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని రాజేందర్ డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ఇల్లందుపట్టణపార్టీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్ అధ్యక్షతన జరిగిన కార్యకక్రమంలో నాయకులు సుదర్శనం రంగనాథ్ , సిలివేరు సత్యనారాయణ , శీలం రమేష్ , షేక్. అబ్దుల్ నబి, భావ్ సింగ్ , దేరంగుల పోశం ,సుందరగిరి శ్రీనివాస్ , ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, షేక్ గాజి , మాజీ కౌన్సిలర్ వాసు ,13వ. వార్డు కౌన్సిలర్ దండు సారయ్య , సుదిమళ్ళ సర్పంచ్ సుగుణయ్య , లక్ష్మీనర్సయ్య ,నారపాక వసంతరావు , సన రాజేష్, కొక్కు సరిత, నారాయణమ్మ, బజారు సత్యనారాయణ,టి . మహేష్, రాచపల్లి శ్రీను,పుట్ట ఉపేందర్, పెర్కపల్లి శ్రీను, షేక్.ఇమ్రాన్, గోల్డ్ ఇమ్రాన్, రసూల్, కిషన్ పాసి, లలిత్ పాసి, పట్టణ, మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సిద్దిపేటలో జిల్లా కమిటీ ఏర్పాటు పై చర్చ

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి (ఎన్ హెచ్ ఆర్ సి) ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు.ఈ మావేశంలో జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుకు సంబంధించి సభ్యులు పరస్పరం పరిచయం చేసుకొనినేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ( ఎన్ హెచ్ ఆర్ సి) ముఖ్య ఉద్దేశాలు మరియు బాధ్యతలపై విశదంగా చర్చించారు. మానవ హక్కులను ఎలా కాపాడుకోవాలి. సమాజంలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంత ముఖ్యమో, అలాగే సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్



మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి గౌడ్, అడ్వకేట్ సంపత్ ఎర్రవెల్లి, సభ్యులు నెమలి సుభాష్ (మాజీ సర్పంచ్), బాగయ్యగారి కార్తీక్ రెడ్డి (సామాజిక కార్యకర్త), శ్రీమల సునీత (పద్మశాలి సంఘం సిద్దిపేట అధ్యక్షురాలు), బైతి వెంకటలక్ష్మి (మహిళా మండలి అధ్యక్షురాలు, సిద్దిపేట), ప్రభు రాజ్ గంగపుత్ర మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి), తాళ్లపల్లి రాజేష్ (బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు), నరోత్తం రెడ్డి (సామాజిక కార్యకర్త) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా (ఎన్ హెచ్ ఆర్ సి)సిద్దిపేట జిల్లా కమిటీని త్వరలో ఏర్పాటు చేయాలని సభ్యులు నిర్ణయించారు. సమాజంలో న్యాయం, సమానత్వం స్థాపన కోసం (ఎన్ హెచ్ ఆర్ సి)కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

# దేశ ప్రగతికి కృషి చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05:**



దేశ ప్రగతి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బిజెపి స్థాపన దివాస్ రాష్ట్ర కన్వీనర్ రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. సోమవారం నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ 41వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 47 సంవత్సరాలుగా బిజెపి పార్టీ దేశం ముందు, తర్వాత పార్టీ అనే సిద్ధాంతంతో పనిచేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషి వల్లనే బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా, చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దేశం కోసం పనిచేసే పార్టీ బిజెపి మాత్రమే అని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్, ఇతర పార్టీలు కుటుంబం, స్వలాభం కోసం మాత్రమే పని చేస్తున్నాయని ఆరోపించారు. సోమవారం నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారని, ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీ పతాకాలు ఆవిష్కరించి, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇటీవల జిల్లా పర్యటనకు విచ్చేసిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బిజెపి పార్టీపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాముడు పేరు చెప్పి బిజెపి రాజకీయం చేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, బిజెపి పార్టీ ఒక సిద్ధాంతం కలిగిన పార్టీగా, రాముడు చూపిన బాటలో, అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ముస్లీం ఓట్ల కోసం రాజకీయాలు చేస్తుందే తప్ప, ముస్లీంల కోసం 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి చేసిందని ప్రశ్నించారు. ముస్లీం మహిళ కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఫోర్ లీడర్, కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్, బిజెపి నాయకులు తుల ఆంజనేయులు, ఆకుల అశోక్ వర్ధన్, వంగపల్లి వెంకటేశ్వర్ గౌడ్, బెల్లంకొండ మురళి, కమలాకర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, బోయిని దేవేందర్, కొండ వెంకటేష్, రెడ్డిమల్ల అశోక్, తరుణ్ సింగ్ లు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రాంకి భారత రత్న ఇవ్వాలి

**-- పంగ ప్రణయ్ కుమార్ మాదిగ**

**119 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు**

**అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**

ఉప్పల్, ఏప్రిల్ 5(అక్షర కలం): మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబు జగజీవన్ రాం 119 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఏడల గణేష్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, బాబు జగజీవన్ రాం భారత దేశ నిర్మాణానికి నాంది పలికిన అగ్రశ్రేణి జాతీయ నాయకుల్లో ఒకరని తెలిపారు. చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన మహనీయుడని గుర్తుచేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగ ఆశయాలను సాకారం చేయడంలో ఆయన సేవలు విశేషమని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో ఎన్నో మైలురాళ్లు సృష్టించిన ఆయన చరిత్రను భావితరాలకు అందించడం ద్వారా నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. బాబు జగజీవన్ రాంకి భారత రత్న పురస్కారం ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరపాక అంజి మాదిగ, బండారి సాయి, రామకృష్ణతో పాటు స్థానిక నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.





# మరికల్ మండల కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,05)

మరికల్ : దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మరికల్ మండల కేంద్రం స్థానిక తెలంగాణ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ విషయమై వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా దేశ ఉప ప్రధానిగా క్యాబినెట్ మంత్రిగా దేశ వికాసానికి ఆయన చేసిన కృషిని అందరికీ ఆదర్శంగా ఉండాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గూప నర్సిములు,నాయకులు జోగు రామస్వామి,సీమ బాలకృష్ణ, కొండేటి తిరుమలయ్య, మాజీ ఉపసర్పంచ్ సీమ శివకుమార్,మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్,సీమ రాజు,వార్డు సభ్యులు సీమ నర్సిములు,సీమ మాసన్న,గడ్డమిది చెన్నయ్య, సీమ శ్రీనివాసులు,సీమ ఆనంద్,గూప కుర్మయ్య,సీమ కథలప్ప,గూప బాలప్పగూప వెంకటేష్,,కొండేటి రాజు,గూప రాములు,పర్శురామ్,జి. నర్సిములు,తిరుమల రాయుడు,రామాంజనేయులు,శాంతప్ప,వెంకటేష్,సీమ రాములు,ప్రవీణ్ కుమార్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,05)

ధన్వాడ ; నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామం లో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ స్మరించుకున్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవడం జరుగుతోంది. ఆయన భారత దేశ ఉప ప్రధానిగా, క్యాబినెట్ మంత్రిగా దేశ వికాసానికి చేసిన కృషి అందరికీ ఆదర్శనీయం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# ముదిరాజులను మార్చాలి: తాయప్ప ముదిరాజ్ డిమాండ్



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (అక్షరకలం):

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-డి కేటగిరీ నుంచి బీసీ-ఏలోకి వెంటనే మార్చాలని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ముదిరాజ్ డిమాండ్ చేశారు. "ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పాలమూరు యూనివర్సిటీ వేదికగా ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తాయప్ప ముదిరాజ్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో, అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజ్ వర్గాన్ని బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చుతామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే, ఆ హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దీనివల్ల ముదిరాజ్ యువత విద్యా, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం, అసమానతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో కూడా ముదిరాజ్ వర్గంపై వివక్ష కొనసాగుతోందని పేర్కొన్నారు. కాబట్టి తక్షణమే బీసీ వర్గీకరణలో మార్పులు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల సమస్యలను ప్రస్తావిస్తూ, మత్స్యశాఖలో సామాన్య మత్స్యకారులకు లైసెన్సులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. లంచాలు లేకుండా పనులు జరగడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శాఖలో నిధుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా, కోకాపేటలో ముదిరాజ్ భవనాన్ని వెంటనే నిర్మించి, దానికి "పండుగల సాయన్న భవనం"గా నామకరణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ చైతన్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ (డీఎస్పీ), వెంకట్ ముదిరాజ్, శామ్ ముదిరాజ్, శ్రీకాంత్, పీయూజేఏసీ అధ్యక్షుడు నరేందర్, బీఆర్‌ఎస్‌పీ అధ్యక్షుడు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, కొప్పుల,పట్లోళ్ల తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి,అభిలాష్,గాంధీ నాయక్ పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన ఉద్యాన వర్సిటీ ఫ్యాకల్టీ

హైదరాబాద్ అక్షర కలం

ఏడో రివిజన్ కమిషన్ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ బకాయిలను భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుంచి అందడంలో చాలా కృషి చేసినందుకు కృతజ్ఞతగా శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ తూట అధ్యక్షులు డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో మెంబర్ అఫ్ పార్లమెంట్ ఈటెల రాజేందర్ ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజి రెడ్డి వర్సిటీకి యూజీసీ అరియర్స్ రావడంలో చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలకు మరిన్ని నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చి పరిశోధనలు ముమ్మరం చేయించి తద్వారా



రైతులకు సాగులో సలహాలు అంది లాభాలు వచ్చేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు ఎప్పటికి అందేలా అందరూ ప్రయత్నం చేయాలని ఎంపీ కోరారు. రైతుల కోసం కేంద్రం కావాల్సిన అన్ని పథకాలు ప్రవేశపెట్టినందుకు సిద్ధంగా ఉందని సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, ఇంజనీర్ అశ్విన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి సతీష్ పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యం..



కేసముద్రం, ఏప్రిల్ 05(అక్షర కలం)

: కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్‌లో ఆదివారం తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల మాత్రమే కాదు, తల్లిదండ్రుల పాత్ర కూడా అత్యంత కీలకం. పిల్లల చదువుపై నిరంతర శ్రద్ధ, వారి ప్రవర్తనపై పర్యవేక్షణ, సాంకేతిక వినియోగంపై నియంత్రణ వంటి అంశాలలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని సూచించారు. పాఠశాల ప్రత్యేకతలను వివరించిన ఆయన, నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువల ఆధారిత బోధనతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరాల్లో మరిన్ని ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, డిజిటల్ లెర్నింగ్ విధానాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల-తల్లిదండ్రులు కలసి ముందుకు సాగితేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ నేచర్ క్యూర్ తరపున ఉచిత వైద్య శిబిరం విజయవంతం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలో స్థానిక పేలింగ్ గ్రౌండ్ నందు ఆదివారం ఉదయం పవన్ నేచర్ క్యూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ




కార్యక్రమానికి ప్రాంతంలోని అనేక మంది ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.శిబిరానికి వచ్చిన వారికి అక్కడికక్కడే చికిత్స అందించడంతో పాటు ఆరోగ్యంపై అవసరమైన సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. పలువురు రోగులకు తక్షణ ఉపశమనం లభించడం విశేషఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాకం శ్యామ్ బాబు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యక్రమం మొత్తం పర్యవేక్షించారు. వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం సజావుగా సాగి ప్రజలకు ఎంతో ఉపయోగపడింది.ఆక్యుపంక్చర్ పై అవగాహన కార్యక్రమం..పవన్ నేచర్ క్యూర్ ఆశ్వర్యంలో వివిధ అనారోగ్యములపై ప్రాక్టికల్ గా అవగాహన కార్యక్రమాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్వహిస్తున్నారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు



# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దేశ ఉప ప్రధానిగా, వివిధ పదవులలో పని చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రజలను సంఘటిత పరుస్తూ పోరాడారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 100 సంవత్సరాల తరువాత పరిస్థితులను ముందే గ్రహించి రచించిన పుస్తకాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, వర్ణ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సమానత్వం ఫలాలను నేడు అనుభవిస్తున్నామని తెలిపారు. మహనీయులు ఆచరించిన సన్మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, భావితరాలకు మహానుభావుల జీవిత చరిత్రలు తెలిసేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల్ని-పర్యావరణాన్నికాపాడితేనే దేశం అభివృద్ధి చెందుతుంది..ఎంఈఓ.రమ

అక్షర కలం / భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో ప్రపంచపర్యావరణసంస్థఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన" బాలికల విద్యా ఆరోగ్య పరిరక్షణ "సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రమ పాల్గొని ప్రతి విద్యార్థి జీవితంలో సుప్రీంకోర్టు సలహాలు సూచనలు ప్రభుత్వాలు పాటించి నెలసరి కార్యక్రమానికి అవసరమైన శానిటేషన్ నాప్కిన్సునుమొత్తం ఐదు వేల మంది విద్యార్థులకు సంవత్సరానికికావలసినబయోడేబుల్ శానిటేషన్ ప్యాడ్స్ ను విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు ఉచితంగా అందజేసి మనమందరం కనీస బాధ్యతగా ఇచ్చి వారికి ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కల్పించి దేశ అభివృద్ధిలో ఆడబిడ్డల అభివృద్ధి చాలా కీలకమైనది ఎంత గొప్ప నిర్ణయాన్ని ప్రపంచ పర్యావరణ సంస్థ తీసుకొని పనిచేయడం శుభపరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు జాతీయ కార్యదర్శి కళాసాగర్, ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, జాతీయ కార్యదర్శి సాగర్, సహాయ కార్యదర్శి ఉపేందర్ యాదవ్ ఉపాధ్యక్షురాలు శిల్పిక, రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయుడు, పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు శ్వేతా నాయుడు , మణుగూరు మండల అధ్యక్షులు సైదా బాబు నాయుడు,రాష్ట్ర కోఆర్డినేటర్ శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ భారత్ ,వంశీ ,అద్విత్ లక్ష్మణ్, పర్యావరణ కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05**

పద్మశాలి సమాజ ఉన్నతికి ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పద్మశాలి సమాజంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా నామినేట్ అయిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్,గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ ని పద్మశాలి సమాజం ఘనంగా సన్మానించింది.అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదరికంలో ఉన్న పద్మశాలీలకు తన వంతు సహాయ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ కూడా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సమాజ పురోగతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, దాసరి రవి కుమార్, రచ్చ సిద్దు, ఆకుపత్తి రాము, దాసరి రాజు, దాసరి రామలింగం, బింగి రవీందర్, సాదుల నరేందర్, సాదుల రాజు, బొజ్జ శ్రీనివాస్, బొజ్జ మహేశ్, చిప్ప శ్రీధర్, హరిప్రసాద్, భాను, వినోద్, శ్రీను, శశి, రాజు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన ఇసుక వాహనం' ద్వారా సులభంగా ఇసుక బుకింగ్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05:**



సిద్దిపేట జిల్లాలో ఇసుక సరఫరా ప్రక్రియను మరింత పారదర్శకంగా, అవినీతి రహితంగా మరియు సామాన్యులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం పథకాన్ని ప్రవేశపెట్టింది. జిల్లా ప్రజలు ఇకపై దళారులను ఆశ్రయించకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చని కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు. ముందుగా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి,వివరాలతో రిజిస్టర్ చేసుకొని,దరఖాస్తు సమర్పించిన తర్వాత నిర్ణీత రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలి. మీ దరఖాస్తును సంబంధిత గ్రామ పంచాయతీ కార్య దర్శి మరియు తహసీల్దార్ పరిశీలించి ఇసుకను మంజూరు చేస్తారు.తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం ఇసుక రేట్లు చెల్లించాలి. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా వెబ్‌సైట్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి.సిద్దిపేట జిల్లా ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్ సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిపి తెలిపారు.

## చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### అన్ని దానాల కన్నా నీళ్లదానం మిన్న





**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05**

సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం తిమ్మయి పల్లి గ్రామంలోని రెడ్డి కాలనీలో చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం రమ్య సుధాకర్ రెడ్డి ఆదివారం రోజు బాటసారుల దహోర్తిని తీర్చడానికి వారి సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు పాల్గొని మాట్లాడుతూ శ్రీ బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం సుధాకర్ రెడ్డి గ్రామంలో చేస్తూ చేస్తున్న సేవలు అభినందనీయమని, చలివేంద్రం ఏర్పాటుతో ఎండాకాలం దృశ్య బాటసారు లకు ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన దేవులపల్లి యాదగిరిని సన్మానించిన వార్డు మెంబర్ ముక్క అనిల్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05:**



నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామ వార్డు మెంబర్ ముక్క అనిల్ నూతనంగా నంగునూరు మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన దేవులపల్లి యాదగిరి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ముక్క అనిల్, కాటం బాలకిషన్, ఆకారం మోష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జల లింగేశ్వర ఆలయ అభివృద్ధికి, నిత్య హాస్పిటల్స్ విరాళం ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఎప్రెల్,05)**



మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ జల లింగేశ్వర ఆలయ అభివృద్ధి కోసం నిత్య హాస్పిటల్స్ అధినేతలు డాక్టర్ శ్రీవాణి డాక్టర్ సుమన్ , 50,000 విరాళం ఆలయ కమిటీ సభ్యులు బస్వరాజు, అడ్వకేటెడ్ అయ్యప్పలకు అందజేయగా, వారు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా గ్రామం వెంకటాపూర్ మం జిల్లా:సిద్దిపేట (రూరల్) లో (బీ డీ ఎస్ ఎఫ్) (బాబు జగ్జీవన్ రామ్)(అంబేద్కర్ యువజన సంఘం ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీ డీ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్, బహుజన నాయకులు ఎర్ర ప్రకాష్ లు మాట్లాడుతూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్నినిర్వహించాడు.1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. ఆయన జీవితకాలమంతా బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేశారని ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా మాసం అంతా వర్ధంతులు జయంతులు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి దేవదాస్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్,గ్రామ ఉప సర్పంచ్ సిరిభోజు సుమన్, వార్డు మెంబర్లు ఎర్ర ప్రభాకర్ ,శ్రీశైలం, బిఆర్ఎస్వి బండి శ్రీకాంత్ ,నాగరాజు చామంతి హారిక , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట రూరల్ మండలాధ్యక్షులు ఎర్ర కృష్ణ, ఎర్ర సుధాకర్ , బచ్చిగాని రాజు, దబ్బేట యాదగిరి, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన సిద్దిపేట ఏసిపి రవీందర్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 05:**

స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట ఏసిపి రవీందర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ





సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగానిలి చిపోతాయని కొనియాడారు. అలాగే, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ అభిలాష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హైమావతి హాజరై, దళిత సంఘాల నాయకులతో కలిసి బీజీఆర్ చౌరస్తా వద్ద గల డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ దళిత సంఘ నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయసాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఒక నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలంటే అనేక సవాళ్లను ఎదుర్కొని, సమస్యలను అధిగమించే ధైర్యం అవసరమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు, కృషిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని ఆకాంక్షించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడని, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. అందరికీ అవకాశాలను కల్పించే దిశగా మనకోసం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసిన ఘనత డా. అంబేద్కర్ గారిదేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, షెడ్యూల్డ్ కులాలకు అవసరమైన నిధుల కేటాయింపుకు సంబంధించిన పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, బీజీఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హమీద్ వివిధ సంఘాల నాయకులు బొమ్మల యాదగిరి, నాయకులు బైరి రాజేశం, ఎర్రమహేందర్, లింగంపల్లి శ్రీనివాస్, బయ్యారం ఇస్తారి, పరుశరాములు, డి. శంకర్, భీమసేన, ఎల్లేష్, రామస్వామి, చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఎప్రిల్,05)**

నర్వ, : నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండల కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఘన వేడుకలు జరిగాయి. గ్రామ ఉపసర్పంచ్ దండు అజయ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నర్వ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దండు అయ్యప్ప, అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు గొల్ల ఐలప్ప యాదవ, వాల్మీకి సంఘం నాయకుడు బోయ పెద్ద వెంకటన్న, ఎంఆర్పిఎస్ నాయకులు కట్ట నరసింహ, నాలుగో వార్డు సర్పంచ్ అభ్యర్థి ఎం. కురుమూర్తి, వడ్డెర సంఘం నాయకుడు జక్కన్న పల్లె వడ్డె లింగన్న, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఎం. చంద్రయ్య, దండు నరేష్, మాజీ వైస్ ఎంపీపీ డాక్టర్ శంకర్, ఆంధ్రజ్యోతి విలేఖరి ఆంజనేయులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సేవలు, దళితుల ఉద్ధరణకు చేసిన కృషి గురించి చర్చించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955